క్లుప్తంగా

చిల్లచెట్లు తొలగింపు

గిద్దలూరు రూరల్: ప్రజాసంకల్ప వేదిక అధ్యక్షుడు మదిరె రంగసాయిరెడ్డి తన సొంత నిధులు వెచ్చించి మండలంలోని కొంగలవీడు రోడ్డులో చిల్లచెట్లను శుక్రవారం తొలగించారు. గ్రామంలోని కొందరు రోడ్డుకు ఇరువైపులా చిల్లచెట్లు ఉన్నాయని రంగసాయిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో.. ఆయన స్పందించి చిల్లచెట్ల తొలగింపు పనులు చేపట్టారు. గ్రామస్తులు ఆయనను అభినందించారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం

గిద్దలూరు రూరల్: విజయవాడ వరద బాధితుల సహాయార్థం గిద్దలూరు పట్టణంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సేకరించిన రూ.లక్ష విరాళాన్ని స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డికి శుక్రవారం ఆయన నివాసంలో అందజేశారు. జెడ్పీటీసీ బుడత మధు, ఆలయ కమిటీ నిర్వాహకులు నరసింహులు, నంద్యాల శ్రీనివాసులు, రమేష్, బాలగురవయ్య, మొర్రి పిచ్చయ్యయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాల సూపరింటెండెంట్‌కు అభినందనలు


ఆదాంను సన్మానిస్తున్న ఎన్‌జీఓలు

గిద్దలూరు రూరల్: గిద్దలూరు ప్రభుత్వ ఏరియా వైదశాల సూపరింటెండెంట్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆదాంను స్థానిక వైద్యశాలలో శుక్రవారం పలువురు ఎన్‌జీఓలు కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. హెచ్‌సీజీఎంఎస్‌ఆర్ క్యాన్సర్ సెంటర్ అసోసియేట్ మేనేజర్ సంద్రపాటి ప్రభాకర్, రీడ్స్ సంస్థ డైరెక్టర్, పారా లీగల్ వలంటీర్ కత్తి అనోజీరావు, లార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి చిట్లూరి ఏలియా, గుర్రం దానియేల్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం కంభం మండల కార్యదర్శిగా అన్వర్

కంభం: సీపీఎం కంభం మండల నూతన కార్యదర్శిగా షేక్ అన్వర్ ఎన్నికయ్యారు. సీపీఎం జిల్లా నాయకుడు తిరుపతిరావు, దానం, తదితరులు అన్వర్‌ను అభినందించారు.

ఉల్లిపాయలు, టమోటా విక్రయ కేంద్రం ప్రారంభం

గిద్దలూరు రూరల్: నగర పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో స్థానిక పెద్దమార్కెట్‌లో ఏర్పాటు చేసిన ఉల్లిపాయలు, టమోటా విక్రయ కేంద్రాన్ని శుక్రవారం స్థానిక తహసీల్దార్ ఎం.ఆంజనేయరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో ధరలు భారీగా పెరిగిన టమోటాను ఈ కేంద్రంలో కిలో రూ.50కి, ఉల్లిపాయలను రూ.35కు, నూనె ప్యాకెట్‌ను రూ.124కు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, కౌన్సిలర్ గడ్డం భాస్కర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వలి, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

కంభం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయినా ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా నాయకుడు టి.తిరుపతిరావు అన్నారు. శుక్రవారం కంభంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న ధరలు తగ్గించడంలో, ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. సీపీఎం నాయకులు బి.పాండురంగారావు, టి.ఆవులయ్య, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో గేదె మృతి

మార్కాపురం రూరల్: విద్యుత్‌షాక్‌తో గేదె మృతి చెందిన సంఘటన మార్కాపురం మండలం పెద్దయాచవరంలో శుక్రవారం జరిగింది. రైతు దారా అల్లూరయ్యకు చెందిన గెదె సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్‌వైరు తగిలి మృతి చెందింది. దీని విలువ సుమారు రూ.50 వేల నుంచి 70 వేల వరకూ ఉంటుందని రైతు తెలిపాడు.

ఆధార్ కోసం అవస్థలు

- గిద్దలూరు నియోజకవర్గంలోని పలు సచివాలయాల్లో నిలిచిన ఆధార్ సేవలు
- చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించ లేని ఉన్నతాధికారులు

బేస్తవారిపేట: గత ప్రభుత్వం ఆధార్ నమోదును సులభతరం చేసేందుకు సచివాలయాల్లో నిత్యం ప్రజలకు ఆధార్ సేవలను అందుబాటులో ఉంచింది. సచివాలయాల్లోనే ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసింది. కానీ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పర్యవేక్షణ లోపం కారణంగా చిన్నపాటి సమస్యలతో గత నాలుగైదు నెలలుగా సచివాలయాల్లో ఆధార్ సేవలు నిలిచిపోయి ప్రజలు అవస్థపడుతున్నారు. మీ సేవ సెంటర్లలో కూడా ఆధార్ సేవలు లేకపోవడంతో ప్రజల ఇబ్బందులు అన్నీఇన్నీ కాకుండా ఉన్నాయి. ఆధార్ నమోదు ఎక్కడ చేస్తున్నారో కనుక్కుని పక్క మండలాల్లోని సచివాలయాలకు పరుగులు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆధార్ అప్‌డేషన్, ఆధార్‌లో పేరు, డేటాఫ్ బర్త్ మార్పులు, చిన్న పిల్లల కోసం కొత్తగా నమోదు చేయించేందుకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో వ్యయప్రయాసలకు గురికావాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు.



ఆధార్ సేవలు నిలిచిన బేస్తవారిపేట సచివాలయం

పలు కారణాలతో నిలిచిన సేవలు

గిద్దలూరు నగర పంచాయతీలోని రాచర్ల రోడ్డులో ఉన్న సచివాలయంలో, రాచర్లలో, ఆకవీడు, జేపీ సచివాలయాల్లో, బేస్తవారిపేటలోని గలిజేరుగుళ్ల, బేస్తవారిపేట, పూసలపాడు గ్రామాల్లోని సచివాలయాల్లో ఆధార్ సేవలు నిలిచిపోయాయి. బేస్తవారిపేట మండలంలోని గలిజేరుగుళ్లలో జీపీఎస్, ఐరిష్ డివైస్ చెడిపోవడం, పూసలపాడులో లాగిన్ సమస్య, బేస్తవారిపేట సచివాలయంలో ప్రింటర్ పనిచేయకపోవడం, స్కానర్, బయోమెట్రిక్ సమస్యలతో ఆధార్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. సచివాలయాల్లో చిన్నపాటి సమస్యలతో నెలల తరబడి ఆధార్ నమోదు ప్రక్రియను నిలిపివేశారు.


ఆధార్ కోసం కందులాపురం సచివాలయంలో గుమిగూడిన ప్రజలు

కంభం మండలానికి పరుగులు

బేస్తవారిపేట మండలంలోని కోనపల్లె లోయ గ్రామాల నుంచి 40 కిలోమీటర్ల దూరంలోని కంభం, నల్లకాల్వ సచివాలయాలకు ఆధార్ నమోదుకు వెళ్లాల్సి వస్తోంది. దూర ప్రాంతానికి చిన్న పిల్లలను తీసుకుని పోయేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ గుంపులు గుంపులుగా జనం వేచి ఉంటుండటంతో ఉదయం వెళ్తే సాయంత్రానికి కూడా పని జరగడంలేదని, మళ్లీ మరుసటి రోజు వెళ్లాల్సి వస్తోందని చిన్నారుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వర్ సమస్య తలెత్తినప్పుడు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అధికారులు అవసరమైన చర్యలు తీసుకుని సచివాలయాల్లో నిలిచిన ఆధార్ సేవలను పునరుద్ధరించాలని నియోజకవర్గంలోని ప్రజలు కోరుతున్నారు.

కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

మార్కాపురం టౌన్:మార్కాపురం పురపాలక సంఘం పరిధిలో అక్రమ పద్ధతిలో తొలగించిన కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న సుమారు 20 మందిని ఎటువంటి నోటీసులు లేకుండా తొలగించడాన్ని వ్యతిరేకించారు. కాంట్రాక్టు కార్మికులు చేసిన తప్పును కనబరుస్తూ మెమో ఇవ్వాలని, అలాంటివేమీ లేకుండా మున్సిపల్ అధికారులు వ్యక్తులకు తలొగ్గి ఇటువంటి చర్యలు తీసుకోవడం విచారకరమన్నారు. కార్మిక సంఘ నాయకులు సుబ్బరాయుడు, హరి, రమణ, చెన్నయ్య, శేషిరెడ్డి, సలామ్‌ఖాన్, యూసఫ్, ఇమాంసా పాల్గొన్నారు.

మద్యం షాపులకు భారీ సంఖ్యలో దరఖాస్తులు


మార్కాపురం ఎక్సైజ్ కార్యాలయం

మార్కాపురం:

మార్కాపురం ఎక్సైజ్ పరిధిలో మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాలు ఉన్నాయి. మొత్తం 68 మద్యం షాపులకు టెండర్లు పిలిచారు. ఈ నెల 11వ తేదీ శుక్రవారం సాయంత్రంతో టెండర్ల గడువు ముగిసింది. మొత్తం 1703 దరఖాస్తులు దాఖలయ్యాయి. ముఖ్యంగా అత్యధికంగా డిమాండ్ ఉన్న మార్కాపురం, యర్రగొండపాలెం, త్రిపురాంతకం, కంభం, బేస్తవారపేట, గిద్దలూరు, పొదిలి, కనిగిరి, కొనకనమిట్ల, తర్లుపాడు, పెద్దదోర్నాల, పామూరు తదితర పట్టణాల్లోని షాపులకు అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారం రాత్రి 8 గంటలకు అందిన సమాచారం మేరకు మార్కాపురం ఎతఎస్ పరిధిలోని మొత్తం 68 మద్యం షాపులకు వచ్చిన దరఖాస్తులు ఇలా..

మండలం	షాపులు	వచ్చిన దరఖాస్తులు
మార్కాపురం టౌన్	4	74
మార్కాపురంరూరల్	3	46
తర్లుపాడు	2	34
కొనకనమిట్ల	3	56
పొదిలిటౌన్	5	97
పొదిలి రూరల్	2	23
హెచ్‌ఎంపాడు	2	22
మర్రిపూడి	2	57
యర్రగొండపాలెం	5	104
పుల్లలచెరువు	3	51
దోర్నాల	3	101
పెద్దారవీడు	3	98
త్రిపురాంతకం	5	89
గిద్దలూరు టౌన్	5	101
గిద్దలూరు రూరల్	3	41
కొమరోలు	3	48
రాచర్ల	2	39
కంభం	5	96
అర్థవీడు	2	56
బేస్తవారపేట	3	86
కనిగిరి టౌన్	6	110
కనిగిరి రూరల్	3	33
సీయస్ పురం	2	38
పామూరు	4	127
పీసీపల్లి	2	37
వెలిగండ్ల	2	39

ప్రజల జీవితాల్లో దసరా కొత్త వెలుగులు తేవాలి

- మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు


అన్నా రాంబాబు

మార్కాపురం: ఈ దసరా పండగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు తేవాలని మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి అన్నా రాంబాబు అన్నారు. విజయదశమి పండగను పురస్కరించుకొని మార్కాపురం నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు ఆయన దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండగను జరుపుకుంటారన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆయన ప్రార్థించారు.

గ్యాస్ వినియోగదారులకు తిప్పలు


గ్యాస్ కార్యాలయం ఎదుట గుమిగూడిన లబ్ధిదారులు

రాచర్ల: గ్యాస్ వినియోగదారులకు తిప్పలు తప్పడం లేదు. ఈకేవైసీ, నూతన గ్యాస్ పుస్తకాలు, వేలిముద్రలు, ఆధార్ లింక్, ఫోన్ నంబర్ లింక్ కోసం రాచర్ల గ్యాస్ కార్యాలయం వద్ద వృద్ధులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గడిచిన మూడు రోజులుగా గ్యాస్ కార్యాలయం ఎదుట భారత్ గ్యాస్ ఏజెన్సీ సంబంధించిన యజమానులు ఎలాంటి సదుపాయాలు ఏర్పాటు చేయకపోవడంతో ఎండలోనే నిలబడి తమ పనులు చేయించుకుంటున్నారు. కనీసం తాగేందుకు కూడా నీరు ఏర్పాటు చేయలేదని వృద్ధులు వాపోతున్నారు.

కామాక్షి అలంకరణలో అమ్మవారు


కంభం: మహంకాళీగా అమ్మవారు


నందనమారెళ్లలో..


మార్కాపురం టౌన్: సరస్వతి దేవిగా జగదాంబ అమ్మవారు


మార్కాపురం టౌన్: విజయలక్ష్మిగా రాజ్యలక్ష్మి అమ్మవారు


మార్కాపురం రూరల్: మహాలక్ష్మి అలంకారంలో ముద్దసానమ్మ

గిద్దలూరు రూరల్: దసరా దేవీశరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు కామాక్షిదేవి అలంకరణలో శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అద్దాల మండపంలోని ఊయలలో ఉన్న అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. నల్లబండ బజారులోని కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారు రాజరాజేశ్వరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కాశీనాయనకుంట ఆవరణలోని గాయత్రిమాత ఆలయంలో గాయత్రి పరివార్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరన్నబావి సమీపంలో గల కాళికాంబ ఆలయంలోని అమ్మవారిని మహిషాసురమర్దినిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. నరవ రోడ్డులో గల కాశీనాయన కుంట కట్ట మీద గల కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.

మహిషాసురమర్దినిగా వాసవీమాత...

బేస్తవారిపేట:బేస్తవారిపేటలోని వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో మహిషాసురమర్దినిగా, కోట సత్యమాంబదేవి ఆలయంలో బాలాత్రిపురసుందరీదేవిగా, సోమవారిపేటలోని చౌడేశ్వరీదేవి ఆలయంలో మహిషాసురమర్దినిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పాపాయిపల్లె, బేస్తవారిపేట పోలేరమ్మ ఆలయాల్లో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉభయదాతలతో నిత్యపూజలు, మంగళహారతి పూజలు నిర్వహించారు.

పార్వతీదేవి అలంకరణలో అమ్మవారు

కొమరోలు:స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారిని పార్వతీదేవిగా అలంకరించి పూజలు చేశారు. దేవాలయంలో హోమాలు, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి.

కంభంలో మహంకాళీ అలంకరణ..

కంభం: స్థానిక వాసవీమాత ఆలయంలో అమ్మవారు మహంకాళీ అలంకరణలో శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కరెన్సీ అమ్మవారు

మార్కాపురం రూరల్: మార్కాపురం మండలం కోలభీమునిపాడులోని ముద్దసానమ్మ గండి వద్ద శ్రీ ముద్దసానమ్మ దేవస్థానంలో దసరా నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం అమ్మవారిని 7 లక్షల రూపాయలతో కరెన్సీ నోట్లతో ధనలక్ష్మి అవతారంలో ప్రత్యేకంగా అలంకరించి అర్చకులు పూజలు చేశారు. మార్కాపురం రూరల్ ఎస్సై అంకమరావు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ధనలక్ష్మి అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, దేవస్థాన కమిటీ సభ్యులు జంకె ఈశ్వర్ రెడ్డి, గొలమారి వీరారెడ్డి, మాలపాటి అంకాళరెడ్డి, టంగుటూరి భాస్కర్‌రావు, గార్లపాటి రామకృష్ణారావు, మేడా శ్రీనివాసరావు, పెసల వెంకట జనార్దన్, సూరె శ్రీకాంత్ భక్తులకు సౌకర్యాలను పర్యవేక్షించారు.

మార్కాపురం టౌన్: దసరా నవరాత్రుల్లో భాగంగా పట్టణంలోని వివిధ ఆలయాల్లో అమ్మవార్లు భక్తులకు శుక్రవారం ప్రత్యేక దర్శనం ఇచ్చారు. శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానంలో రాజ్యలక్ష్మి అమ్మవారు విజయలక్ష్మిగా, జగదాంబ సమేత మార్కండేశ్వరస్వామి ఆలయంలో జగదాంబ అమ్మవారి జ్ఞాన సరస్వతీదేవీగా, శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీమాత గజలక్ష్మి అలంకారంలో అలాగే రమాసత్యనారాయణ స్వామి ఆలయం, అమలక లక్ష్మీనారాయణ స్వామితో పాటు వివిధ ఆలయాల్లో అమ్మవార్లు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు ఏర్పాట్లను ఆలయాల ఈఓలు చెన్నకేశవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అమ్మవారిశాలలో కమిటీ అధ్యక్షుడు చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, రమేష్, వివిధ ఆలయాల్లో కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.


మార్కాపురం రూరల్: పూజలు చేస్తున్న రూరల్ ఎస్సై అంకమరావు


పెదారికట్లలో..


బేస్తవారిపేటలో మహిషాసురమర్దినిగా వాసవీమాత

కొనకనమిట్ల: దసరా మహోత్సవాలు తొమ్మిది రోజులుగా వైభవోపేతంగా నిర్వహించారు. శుక్రవారం మహర్నవమిని పురస్కరించుకొని మండలంలోని అన్నీ దేవాలయాల్లో శ్రీవాసవీకన్యకా పరమేశ్వరిదేవికి కుంకుమార్చన పూజలు విశేషంగా నిర్వహించారు. గొట్లగట్టు, కొనకనమిట్ల, పెదారికట్ల, రేగడపల్లి, మండల మండల శివారు నందనమారెళ్ల గ్రామాల్లో రోజుకొక అవతారంలో అమ్మవారిని అలంకరించి ఉభయదాతలు పాల్గొని విశేష పూజలు చేశారు. ఆయా దేవాలయాలను రంగు, రంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆయా గ్రామాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పసుపు, కుంకుమ, పండ్లు, పూలు, గాజులు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు.